రాయపర్తి: వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

పార్టీ శ్రేణుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి/వర్ధన్నపేట, డిసెంబర్ 22: బీఆర్ఎస్ శ్రేణుల కష్టసుఖాల్లో ఎల్లవేళలా పాల్పంచుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కుమార్తె కీర్తిరెడ్డి-సందీప్‌రెడ్డి పెళ్లికి, దుబ్బతండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దేదావత్ మంగీలాల్ కుమారుడు సుమన్-ఉమాదేవి రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, పరుపాటి సుధాకర్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, పరుపాటి రవీందర్‌రెడ్డి, దేదావత్ జగన్, మేఘ్యానాయక్, హరిలాల్, జగన్‌నాయక్, ఉపేందర్, ఎల్లస్వామి పాల్గొన్నారు. అలాగే, మండలంలోని జగన్నాథపల్లి గ్రామానికి చెందిన గాడిపల్లి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఎర్రబెల్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బద్దం వేణుగోపాల్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు. అంతేకాకుండా వర్ధన్నపేట మండలంలోని డీసీతండా మాజీ సర్పంచ్ ఆంగోత్ రవి(50) మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఏసీపీ నందిరాంనాయక్

రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకుంటే చర్యలు

- సెటిల్‌మెంట్లకు దూరంగా ఉండాలి
- వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్

మట్టెవాడ, డిసెంబర్ 22: వరంగల్ నగరంలోని రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్ హెచ్చరించారు. ఆదివారం ఏసీపీ కార్యాలయంలో వరంగల్‌లోని రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. నగరంలో రౌడీషీటర్లు సామాన్యులను గౌరవించాలన్నారు. ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లకు పాల్పడే వారిపై దృష్టి సారించామన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే రౌడీషీటర్లపై తమదైన శైలిలో శిక్షలు ఉంటాన్నారు. డిసెంబర్ 31న అర్ధరాత్రి వేడుకల విషయంలో నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. మిల్స్‌కాలనీ, ఇంతేజార్‌గంజ్, మట్టెవాడ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లపై నిఘా ఉన్న విషయం మరువొద్దన్నారు. కార్యక్రమంలో మట్టెవాడ సీఐ తుమ్మ గోపి, మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం, ఎస్సైలు విటల్, నవీన్‌కుమార్, సందీప్, సురేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

నల్లబెల్లి: రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్సై గోవర్ధన్ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరి గొడవల్లోనూ తలదూర్చొద్దన్నారు. అలాగే, మండలకేంద్రానికి చెందిన మహ్మద్ తాజోద్దీన్ శనివారం సాయంత్రం తన మొబైల్‌ను పోగొట్టుకోగా, ట్రేస్ చేసి 12 గంటల్లో పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్సై తాజోద్దీన్‌కు సెల్‌ఫోన్ అందించారు.

మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామికి నివాళి

మాజీ మంత్రి వెంకటస్వామికి నివాళులర్పిస్తున్న అధికారులు

ఖిలావరంగల్, డిసెంబర్ 22: కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని కలెక్టర్‌రేట్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ డీఆర్వో విజయలక్ష్మి, జీడబ్ల్యూఎంసీ ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఏవో శ్రీకాంత్ వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ కాలంపాటు కేంద్రమంత్రిగా, పార్లమెంటు సభ్యుడిగా దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం వెంకటస్వామి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్రక్టిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

- మళ్లీ కేసీఆర్ సీఎం కావాలి
- కాంగ్రెస్ పాలన అంతా డొల్ల
- ఆరు గ్యారెంటీల్లో ఒక్కటీ సరిగా అమలు కాలె
- మేడారంలో వనదేవతలను దర్శించుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న తర్వాత మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

గీసుగొండ, డిసెంబర్ 22: రాష్ట్రంలో ఏడాదిలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలకు విసుగు వచ్చేసిందని, మళ్లీ వచ్చేది తమ ప్రభుత్వమే అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క- సారలమ్మను దర్శించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలు గుర్తించారని, మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, పరకాల ఎమ్మెల్యేగా మరోసారి చల్లా ధర్మారెడ్డి గెలవాలని కోరుతూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క గ్యారెంటీని కూడా సరిగా అమలు చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న పనులకు పొంతనే లేదన్నారు. అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గత కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదన్నారు. ప్రస్తుతం రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, పార్టీ మండల కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, మండల నాయకులు అంకతి నాగేశ్వర్‌రావు, జైపాల్‌రెడ్డి, బోడ కుంట్ల ప్రకాశ్, వీరాటి రవీందర్‌రెడ్డి, బరుపాటి రాజు, కొండం కుమారస్వామి, దూల తిరుపతి, లింగం, సాంబయ్య, ప్రభాకర్, రమేశ్, మాధవరెడ్డి, చంద్రారెడ్డి, సాంబయ్య, రమేశ్, ప్రవీణ్‌తోపాటు మరో వంద మంది వనదేవతలను దర్శించుకున్నారు.

'రక్షణ చట్టాన్ని వినియోగించుకోవాలి'

ఖానాపురం, డిసెంబర్ 22: వినియోగదారులు కల్తీ, నకిలీ వస్తువులు కొనుగోలు చేసి మోసపోతే.. వస్తు సేవలు అందించిన వారు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తే హక్కుల రక్షణ చట్టాన్ని వినియోగించుకోవాలని వినియోగదారుల ఉద్యమ నాయకుడు ఠాకూర్ రతన్‌సింగ్ సూచించారు. బుధరావుపేట మోడల్ స్కూల్ హాస్టల్‌లో జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసినప్పుడు విధిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. వినియోగదారులను మోసం చేస్తే అమ్మిన వారికి రెండు నుంచి ఐదేళ్ల వరకు జైలుశిక్ష పడుతుందన్నారు. వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. సదస్సులో గిరగాని సుదర్శన్‌గౌడ్, కె.లక్ష్మయ్య, బి.ప్రభాకర్, సారంగం పాల్గొన్నారు.

పాఠాలు బోధిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

టీచర్ అవతారమెత్తిన ఎంపీడీవో

నర్సంపేట, డిసెంబర్ 22: ఎంపీడీవో ఉపాధ్యాయుడి అవతారమెత్తి హాస్టల్ విద్యార్థులకు పాఠాలు బోధించాడు. నర్సంపేట ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు పట్టణంలోని ఎస్టీ బాలుర హాస్టల్‌ను ఆదివారం తనిఖీ చేశారు. తొలుత హాస్టల్ పరిసరాలు, వంటశాల, వంట సరుకులను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం, టిఫిన్లు అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. హాస్టల్‌లో ఉన్న పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం టెన్త్ విద్యార్థులకు ఎంపీడీవో సైన్స్ పాఠాలు బోధించారు. వ్యక్తిగత క్రమశిక్షణ, పాఠ్యాంశ బోధన తీరు, సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌పై విద్యార్థులకు వివరించారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు.

కూర బాగాలేదన్నందుకు భార్య ఆత్మహత్యాయత్నం

గిర్మాజీపేట, డిసెంబర్ 22: కూర బాగాలేదన్నందుకు ఓ భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన వరంగల్ నగరంలో జరిగింది. స్టేషన్‌రోడ్ ప్రాంతంలో సర్వారి రాజ్‌కుమార్, స్వర్ణముఖి(50) దంపతులు నివాసముంటున్నారు. ఆదివారం స్వర్ణముఖి వంట చేసింది. అయితే, కూర బాగలేదని రాజ్‌కుమార్ అన్నాడు. క్షణికావేశంలో స్వర్ణముఖి టర్పెంటైన్ ఆయిల్ ఒంటిపై పోసుకొని నిప్పంటించుకుంది. గమనించిన స్థానికులు అంబులెన్స్ ద్వారా ఎంజీఎం దవాఖానకు తరలించారు. స్వర్ణముఖి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

ఎలుకుర్తి గ్రామంలో కురుస్తున్న పొగమంచు

ఎలుకుర్తిని కమ్మేసిన పొగమంచు

గీసుగొండ, డిసెంబర్ 22: మండలంలోని ఎలుకుర్తి గ్రామాన్ని ఆదివారం పొగమంచు కమ్మేసింది. పొగమంచు విపరీతంగా కురవడంతో ఉదయం 10 గంటలైనా సూర్యుడు కనిపించలేదు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఆనుకొని ఉన్న చెరువును పొగమంచు పూర్తిగా కమ్మేసింది. రోడ్డు కనిపించకపోవడంతో వాహనదారులు లైట్లు వేసుకొని రాకపోకలు సాగించారు.

'మున్సిపాలిటీలో గ్రామాలను విలీనం చేయొద్దు'

మాదన్నపేటలో రాస్తారోకో చేస్తున్న ఎంసీపీఐ(యూ) డివిజన్ నాయకులు

నర్సంపేట, డిసెంబర్ 22: పేదల సొమ్మును దోచుకునేందుకు మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని ఎంసీపీఐ(యూ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ధ్వజమెత్తారు. మండలంలోని మాదన్నపేటను నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం ఎంసీపీఐ(యూ) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ రెండు నెలల క్రితం ఇదే అంశం చర్చకు వచ్చిన సమయంలో మాదన్నపేట నుంచి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువజన సంఘాల యువకులు ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందించారన్నారు. విలీన ప్రక్రియపై అసెంబ్లీలో చర్చ జరిగిన సమయంలో ఎమ్మెల్యే మౌనం వహించడంలో ఉన్న ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. గ్రామాలను విలీనం చేయొద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేశెట్టి సదానందం, అనుమాల రమేశ్, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, కేశెట్టి శ్రీనివాస్, గుర్రం రవి, ఆకుల రాజేందర్, దండు సమ్మయ్య, నర్సయ్య, వక్కల రాజమౌళి, అల్లం నర్సయ్య, కేశెట్టి పెద్ద సాంబయ్య, దానం రాజయ్య, కందికొండ సాంబయ్య, మొలుగూరి ఐలయ్య, సూరయ్య పాల్గొన్నారు.

రవీందర్‌రెడ్డికి జాతీయ ఉత్తమ రైతు అవార్డు

అవార్డు అందుకుంటున్న రైతు రవీందర్‌రెడ్డి

నర్సంపేట, డిసెంబర్ 22: జాతీయ ఉత్తమ రైతు అవార్డును మండలంలోని రాజపల్లి గ్రామానికి చెందిన రైతు మల్లాడి రవీందర్‌రెడ్డి అందుకున్నారు. యాదగిరిగుట్టలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి జాతీయ ఉత్తమ రైతు అవార్డును అతిథుల చేతులమీదుగా అందుకున్నారు. రవీందర్‌రెడ్డి గ్రామంలో 20 ఆవులను పోషిస్తూ కొంతకాలంగా ఆవుపేడ, ఆవు మూత్రంతో సేంద్రియ వ్యవసాయం చేస్తున్నాడు. వాణిజ్య పంటలతోపాటు చిరుధాన్యాలైన కొర్రలు, సజ్జలు, అండ్రు కొర్రలు, రాగులు, పెసర, మినుము, బొబ్బర, కంది తదితర పంటలను సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. దీంతో జాతీయ ఉత్తమ రైతు అవార్డు ఆయనను వరించింది.

దివ్యాంగులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి

బేడీలు వేసుకొని నిరసన తెలుపుతున్న దివ్యాంగులు

వర్ధన్నపేట, డిసెంబర్ 22: మహిళా సంక్షేమ శాఖలో విలీనమైన దివ్యాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ డిమాండ్ చేశారు. దివ్యాంగుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం మండలంలోని ఇల్లందలో సంకేళ్లు వేసుకొని నిరసన తెలిపారు. మహిళా సంక్షేమ శాఖలో దివ్యాంగుల సంక్షేమ శాఖ విలీనంగా ఉండడం వల్ల తమకు న్యాయం జరగడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ శాఖను ఏర్పాటు చేసి రూ. 3 వేల కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొల్లూరి ఈదయ్య, బాబు, గుడిపెల్లి సుమతి, గోగుల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

'టోర్నమెంట్‌ను జయప్రదం చేయాలి'

రాయపర్తి, డిసెంబర్ 22: గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ నెల 27 నుంచి మండలకేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు మహ్మద్ సల్మాన్‌పాషా, బి.రామ్, మహ్మద్ అజార్, యాకూబ్‌పాషా, జీ రవితేజ కోరారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్ల సుధీర్‌రెడ్డి సహకారంతో టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ. 25 వేలు, జ్ఞాపికను మైలారానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, ద్వితీయ బహుమతిగా రూ. 15 వేలు, జ్ఞాపికను వ్యాపారవేత్త అల్లాడి సతీశ్‌కుమార్ తన తండ్రి చంద్రమౌళి జ్ఞాపకార్థం, తృతీయ బహుమతిగా రూ. 10 వేలు, జ్ఞాపికను మాజీ సర్పంచ్ గారె నర్సయ్య అందజేయనున్నట్లు వారు వివరించారు. వివరాలకు 8465972235, 96183 41501, 9346269816, 7569990197, 9966280 687 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

రైలులో నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

నెక్కొండ, డిసెంబర్ 22: నెక్కొండ-ఎల్గూరు రైల్వేస్టేషన్ల మధ్య రైలులో నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి ఆదివారం ఉదయం 10.45 గంటలకు నెక్కొండ-ఎల్గూరు రైల్వేస్టేషన్ల మధ్య కి.మీ నంబర్ 400/6-8 డౌన్ లైన్‌లో రైలులో నుంచి డౌన్‌లైన్ ట్రాక్ పక్కనున్న మోరీలో పడడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. అతడు బ్లూ కలర్ టీషర్ట్ ధరించి, 5.6 ఫీట్ల ఎత్తు ఉన్నాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. శవాన్ని ఎంజీఎం దవాఖానలోని మార్చురీలో భద్రపరిచారు. వివరాలు తెలిసిన వారు ఎస్సై మొహినొద్దీన్ 8712658590, 8712658585 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సౌందర్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పెద్ది

మృతురాలి కుటుంబానికి పెద్ది పరామర్శ

నర్సంపేట, డిసెంబర్ 22: మండలంలోని దాసరిపల్లికి చెందిన డాక్టర్ కట్ల జయేందర్‌రెడ్డి తల్లి సౌందర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం దాసరిపల్లికి చేరుకొని సౌందర్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట దాసరి నర్సింహారెడ్డి, వల్లాల కరుణాకర్‌రాగౌడ్, దాసరి రాజిరెడ్డి, దాసరి బుచ్చిరెడ్డి, సంకటి గణపతిరెడ్డి, చేరాలు, వెంకటేశ్వర్లు, అనిల్ పాల్గొన్నారు.

'అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి'

నర్సంపేట, డిసెంబర్ 22: అమిత్‌షాను తక్షణమే కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జ తారకం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మంత్రివర్గంలో కొనసాగే అర్హత ఆయనకు లేదన్నారు. అమిత్‌షా మాటలను రాజకీయ పార్టీల నేతలు ఖండించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి జావెలిన్ త్రో పోటీలకు ఎంపిక

చరణ్

ఖానాపురం, డిసెంబర్ 22: సీఎం కప్ రాష్ట్రస్థాయి జావెలిన్ త్రో పోటీలకు ధర్మారావుపేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి కర్రె చరణ్ ఎంపికయ్యాడు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి జావెలిన్ త్రో పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన చరణ్‌ను హెచ్ఎంతోపాటు ధర్మరావుపేట విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు తోట రవి అభినందించారు.

అభివాదం చేస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఆదివాసీ తెగ సేవా సంఘం నూతన కార్యవర్గం

ఆదివాసీ తెగ సేవా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

గీసుగొండ, డిసెంబర్ 22: ఆదివాసీ తెగ సేవా సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అనంతారం గ్రామానికి చెందిన గుర్రం రఘు, ఉపాధ్యక్షులుగా ఆకుల రమేశ్, గుర్రం హరీశ్, సోయం వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుర్రం మధు, సహాయ కార్యదర్శులుగా సదానందం, గుర్రం అజయ్, కోశాధికారిగా ఆకుల యాదగిరి, ప్రచార కార్యదర్శులు రాజశేఖర్, క్రాంతి, సోయం శరత్, గౌరవాధ్యక్షులుగా సోయం సాంబయ్య, కార్యవర్గ సభ్యులుగా జగదీశ్వర్, కార్తీక్, కుమారస్వామి, ప్రశాంత్, శ్రీనివాస్, రమేశ్, సలహాదారులుగా రవీందర్, సాంబయ్య ఎన్నికయ్యారు.



కుట్టుమిషన్లు అందజేస్తున్న ప్రతినిధులు

ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన సాధించాలి

నర్సంపేట, డిసెంబర్ 22: ప్రతి మహిళ తాను నేర్చుకున్న వృత్తిలో ఉపాధి పొందుతూ ఆర్థిక స్వావలంబన సాధించాలని కౌన్సిలర్ బత్తిని రాజేందర్, రైస్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ మొగుళ్ల అమరేందర్‌గౌడ్ సూచించారు. రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సహకారంతో నర్సంపేట పట్టణంలో మూడు నెలల పాటు మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు ఆదివారం ఉచితంగా కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కుట్టుశిక్షణ పొందిన మహిళలందరూ స్వయం ఉపాధి పొందాలని కోరారు. కార్యక్రమంలో వడ్లకొండ పవిత్రన్, గాదగోని బాబు, రైస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నరేశ్‌కుమార్, శ్వేత, శిక్షకురాలు నాగపూరి కవిత పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

జెండాను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

నర్సంపేట, డిసెంబర్ 22: విద్యార్థుల దేహ దారుఢ్యం, మానసిక వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎంఈవో కొర్ర సారయ్య అన్నారు. పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో ఆదివారం స్పోర్ట్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించారు. ప్రతి పాఠశాలలో క్రీడల కోసం ఒక పీరియడ్ కేటాయించాలని సూచించారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సై రోహిత్, పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వయిజర్ నాజియా ఇక్బాల్, ఫ్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహిం సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్, పీఈటీలు ప్రశాంత్‌కుమార్, రియాజ్, రాజేశ్, పృథ్వీ, భద్రయ్య, నరిగె శివరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

30న బల్దియా కౌన్సిల్ సమావేశం

వరంగల్, డిసెంబర్ 22: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 30న నిర్వహించనున్నట్లు జీడబ్ల్యూఎంసీ కార్యదర్శి నోటీస్ జారీ చేశారు. 30న ఉదయం 11 గంటలకు మేయర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నారు. హనుమకొండ కలెక్టర్ తోపాటు గ్రేటర్ కార్పొరేషన్ కమిషనర్, పలు విభాగాల అధికారులు, డివిజన్ల ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

In the Court of the II Addl. Senior Civil Judge at Hanmakonda.
IA 187/24
in
O.S.No.: 177/2022
Between:-
Kodati @ Verudelli Devender Rao ... Petitioner/Plaintiff
And
P.Sham Sunder Rao (died) Per Lrs. & others ... Respondents/Defs. Proposed defendants
Notice
1) P.Rama Rao S/o. late Sham Sunder Rao Age: Major (D4)
2) P.Sridevi D/o. late Sham Sunder Rao Age: Major (D5)
3) P.Malathi D/o. late Sham Sunder Rao Age: Major (D6)
4) P.Kamalakar Rao S/o. late Sham Sunder Rao Age: Major (D7)
All are R/o. Daudepalli (V), Elkathurthy (M), Dist, Hanmakonda.
You here by calls upon to appear before the Hon'ble Court on 30.12.2024 at 10.30 am., personally or through your Advocate
The above I.A. is filed U/o. 22. R.4. C.P.C for bring the Lrs of (D1) Late Sham Sunder Rao as proposed Defendants D4 to D7 If you not appear before the Hon'ble Court as Schedule time, the matter will be decided in your absence, hence your present is must before the Hon'ble Court
(By the order of the Hon'ble Court)
Sd/- Peddi Sathish Kumar
B.Sc., LL.B.
Advocate
H.No: 6-3-158 & 159, Bhramhanwad, Warangal Dist. Cell: 9849433307
Dt: 22/12/2024

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఖానాపురం, డిసెంబర్ 22: మండలంలోని అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలగా ఉన్న ప్రస్తుత సైనిక్‌స్కూల్‌లో 2005-07లో ఇంటర్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థ